# బీరప్ప స్వామి కల్యాణోత్సవం

■ హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి



మెదక్ టౌన్ మే 26 (సిరి న్యూస్) :మెదక్ జిల్లా హావేలి ఘనపూర్ మండలం వాడి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్న శ్రీశ్రీశ్రీ బీరప్ప జాతరలో భాగంగా సోమవారం శ్రీశ్రీశ్రీ బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవానికి హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి. ఈ సందర్భంగా కురుమ సంఘం పెద్దలు శాలువ తో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ బీరప్ప స్వామి వారి కల్యాణానికి వచ్చి ఆశీర్వాదం తీసుకోవడం చాలా సంతోషంగా ఉందనీ. రెండు మూడు రోజుల నుండి వర్షాలు పడుతున్న పండగను చాలా ఘనంగా నిర్వహిస్తున్న కురుమ సంఘం సోదరులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు,గ్రామ పెద్దలు ,నాయకులు,కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానం





శివంపేట్ మే 26 (సిరి న్యూస్)శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్ద గోని జిన్నారం శివకుమార్ గౌడ్, టిఆర్ఎస్ శివంపేట్ మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్ , వామన్ శర్మ , ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గౌర్రె వెంకట్ రెడ్డి లు కలిసి దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి రాధా కిషన్ ను శ్రీ గురు పీఠం తరపున నిర్మించిన జగద్గురు శ్రీ దత్తాత్రేయ మహా స్వామి దేవాలయం మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో జూన్ 3 4 5 తేదీల్లో జరిగే దివ్యమూర్తుల ప్రాణప్రతిష్ట పూజా కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించడం అయినది. ప్రాణప్రతిష్ట పూజా కార్యక్రమానికి తప్పకుండా వస్తామని చెప్పారు.

# సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలు

■ మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో జీలుగు విత్తనాలు లభ్యం



నార్సింగి, మే 26 (సిరి న్యూస్) : మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సబ్సిడీ పై పచ్చి రొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ ఇన్చార్జి అధికారి హరిప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారి మాట్లాడుతూ జీలుగు విత్తనాల 30 కేజీల బస్తా రూ 2137.50 కు విక్రయిస్తున్నామన్నారు. జీలుగు విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు జీరాక్స్ ప్రతులను తీసుకుని మండల కేంద్రం లోని వ్యవసాయ శాఖ కార్యాలయం లో సంప్రదించాలని వ్యవసాయ శాఖ ఇన్చార్జి అధికారి హరిప్రసాద్ తెలిపారు.

# నర్సరీలో మొక్కలు పెరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలి



పెద్ద శంకరంపేట, మే 25 (సిరి న్యూస్) : పెద్దశంకరంపేట మండల పరిధి లోని ఆయా గ్రామాలలో నర్సరీ లలో మొక్కలు పెరిగేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మెదక్ జిల్లా హార్టికల్చర్ ప్లాంటేషన్ మేనేజర్ శ్రావణ్ అన్నారు. సోమవారం పేట మండల పరిధి లోని గొట్టిముక్కుల, మల్కాపూర్, గ్రామాలలో నర్సరీలను ఆర్టికల్చర్ ప్లాంటేషన్ పనులను ఆయన పరిశీలించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీ లలో మొక్కలు అన్ని పెద్దవిగా పెరిగేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు హార్టికల్చర్ ప్లాంటేషన్ పై అవగాహన కల్పించారన్నారు. ఆయన వెంట ఈజీఎస్ ఏపీవో నవాజుద్దీన్, రైతులు తదితరులు ఉన్నారు.

# వ్యాయామాలతోనే ఆరోగ్యం పదిలం



మనోహరాబాద్, మే 26 (సిరి న్యూస్) :క్రమం తప్పకుండా మందులతో పాటు వ్యాయామాలు చేస్తే బీపీ, షుగర్ అదుపులో ఉంటుందని ఏఎన్ఎమ్ లు వరలక్ష్మి, స్వర్ణలతలు సూచించారు. ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని కూచారం గ్రామంలో బిపి, షుగర్ వంటి వ్యాధులు ఉన్న వారితో వ్యాయామాలు చేయించి ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు మాట్లాడుతూ బీపీ, షుగర్ వంటి వ్యాధులు ఉన్నవారికి శరీరానికి కలుగు హాని, అపాయకర పరిస్థితులను వివరించారు. మానసిక ఒత్తిడి తగ్గించుకోవడానికి ఈ వ్యాయామాలు ఎంతో దోహద పడతాయన్నారు. ఈ వ్యాధులు కలిగిన వారు స్మోకింగ్, డ్రింకింగ్ వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని వివరించారు.